


# కేంద్ర కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం

- నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీల ను నిలబెట్టుకోవాలి
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

**సిద్దిపేట (సిరిన్యూస్) :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై రాబోయే కలలో రాజలేని పోరాటాలను నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకొవాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు సిద్దిపేట జిల్లా 4వ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అను సరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటివరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుపరిచి వాటు స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం మూలంగా కార్మికుల్ని కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం చేసిందని అన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగించి 10,12 గంటల వరకు పరిశ్రమల్లో పనిచేయాలని చట్టంలో వచ్చిన మార్పు కారణంగా శ్రమదోపిడికి గురి అవుతున్నారని అన్నారు. పని భద్రత లేకపోవడం మూలంగా డైలీ వేజ్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పరిశీలిస్తున్నారని వీటితోపాటు సామాజిక భద్రత పని ప్రదేశాల్లో లేకపోవడం వలన కార్మికులు అనేక అసమానతలు గురవుతున్నారని అన్నారు. చేసిన ప్రతిపనికి కనీస వేతనం లేకపోవడం గా కార్మికులకు అర్థాకలితో అలమటిస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కారు సౌకగా ప్రైవేటుకు అప్పజెప్పడం మూలంగా పెట్టుబడిదారి చేతుల్లో కార్మికులు కట్టు బానిసలుగా మారే దుర్మార్గమైన చర్యలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం స్కీం వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచకుండా ఇబ్బందులు గురుచేస్తున్నారని మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో బిల్లులు ఉన్నాయని ఆశ అంగన్వాడి కార్మికులకు వేతనాలు పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని షెడ్యూల్ పరిశ్రమలో పనిచేస్తున్న వేతన ఒప్పందాలు చేసి వేతనాలు పెంచాల్సి ఉండగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాబోయే కాలంలో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమిస్తామని తెలిపారు. బహిరంగ సభలో జిల్లా మహాసభ ఆహ్వాన సంఘ చైర్మన్ సింగిరెడ్డి చంద్రారెడ్డి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాల్ స్వామి, జిల్లా కోశాధికారి జి భాస్కర్ ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఎం పద్మ, బండ్ల స్వామి, కాట మధు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, తునికి మహేష్ ,ఇప్పకాల శోభ, జిల్లా కమిటీ సభ్యులు మామిడాల కనకయ్య అమ్మల బాలార్సయ్య మండల కన్వీనర్లు హమాలీ, భవన, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం తదితర యూనియన్ భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



# కొమురవెల్లి మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నా సిద్దిపేట కలెక్టర్



**సిద్దిపేట నవంబర్ 16(సిరి న్యూస్ )** కార్తీక మాసం ను పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి కుటుంబ సభ్యుల తో కలిసి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు వేదపండితులు కలెక్టర్ కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఆలయంలోకి తీసుకెళ్లి సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో జిల్లా అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం వచ్చే నెలలో జరిగే శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం మరియు ఉగాది వరకు జరిగే జాతర ఏర్పాట్ల గూర్చి అధికారులకు దిశా నిర్దేశం చేశారు

## మంత్రిని వాకిటి శ్రీహరిని

# కలిసిన చెట్టిపల్లి అనిల్ రెడ్డి

**సిద్దిపేట నవంబర్ 16 (సిరి న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ,పాడిపరిశ్రమాబివృద్ధి,మత్స,క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాకిటి శ్రీహరి చాలా ఆప్యాయంగా మాట్లాడి శాలువతో సత్కరించి యువజన కాంగ్రెస్ సేవలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకం అని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుంది అని మంత్రి



సూచించారు.రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు సీద్దం కావాలని సూచించారని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహబూబ్,ప్రభుదాస్,నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.